ఎడిషన్ 2

ఫిబ్రవరి 2025

# పెకురా నాంద్

## యువత స్వరం




**ఈ మాస పత్రికలో :**

అందరికీ విద్య 02

క్షేత్ర స్థాయి నిజాలు 05

క్షేత్ర స్థాయిలో యువత 06

ఆదివాసీ పండుగలోని భావాలు 10

మా పత్రిక మొదటి సంపాదకీయంలో, తెలంగాణ సందర్శనలో మేము పొందిన అనుభవాలను గురించి పంచుకున్నాము. ఇప్పుడు, కొన్ని నెలల తరబడి మా ఆదిలాబాద్ యువత మరియు మేము గిరిజన సమూహాలతో పని చేసిన తరువాత మా రెండవ సంపాదకీయాన్ని అందించడానికి ఆనందిస్తున్నాము. మా ప్రయాణం, మమ్మల్ని తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కు మరియు మధ్య ప్రదేశ్ లోని గంజ్ బసోడాకు తీసుకెళ్లింది. అక్కడ మేము ఆదివాసీ సమూహాలతో కలిసాము. మేము పిల్లలు మరియు యువతకు విద్యా హక్కు, మహిళా సంఘాలను బలపరిచడం మరియు పెరటి తోటలను ప్రోత్సహించడం లాంటి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల పైన దృష్టి సాధించాము. అంతే కాకుండా, ఆదివాసీలు వైభవంగా జరుపుకునే పండుగలను మరియు సాంప్రదాయాలను గురించి రాసే ప్రయత్నం చేసాము.

గ్రామాల్లో నివసిస్తున్న యువతగా, మేము గమనించిన మార్పుల గురించి మరియు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కమ్యూనిటీ సభ్యులతో చర్చిస్తాము. ఈ మార్పు తీసుకు రావడానికి, మేము ప్రజలందరి సహకారంతో, మహిళల సామాజిక, ఆర్థిక హక్కులను గుర్తిస్తూ, మహిళా సాధికారతను సాధ్యం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తాము. భూమి, నీరు, అడవి లాంటి సహజ వనరులను సంరక్షించడానికి , అభివృద్ధి పరచడానికి కట్టుబడి ఉంటూ విద్య, ఆరోగ్యం, పర్యావరణం మరియు పర్యావరణ హక్కులను కాపాడుకుంటాం. మేము కిచెన్ గార్డెన్ (పెరటి తోట), అటవీ హక్కుల చట్టం పై హక్కులు అవగాహన కల్పించడం, రకరకాల కార్యక్రమాల ద్వారా గ్రామ సభను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలను చేస్తాము. మా ఈ ప్రయాత్నాలను మరియు తాజా విశేషాలను ఈ పత్రిక ద్వారా పంచుకునే ప్రయత్నం చేశాము.







## ఆదివాసి హక్కుల కోసం విద్యా యాత్ర: మాతృ భాషలో బోధన కోసం యువత పిలుపు

సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేక్ వారి జయంతులను పురస్కరించుకుని, అందరికీ విద్యా హక్కుల ఉండాలని అన్న వారి ఆలోచనలను యువతకు చెరవేయాలని, కొంతమంది యువత తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ జిల్లాలో ఒక యాత్రను చేశారు.

ఈ యాత్రలో భాగంగా, మాతృ భాషలో బోధన జరగాలని ఆశ్రమ గురుకుల పాఠశాల మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. చాలా మంది విథ్యార్థులు ఇంటి దగ్గర ఆదివాసీ భాషలో మాట్లాడతారు కాబట్టి, స్కూల్ లో చెప్పే తెలుగు బోధన వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు.



పాఠశాల విథ్యార్థుల ముందు నాటకం ప్రదర్శిస్తున్న యువత



విథ్యార్థులతో మాట్లాడితే వారి ఇబ్బందులు అర్థం అయ్యాయి. “మేము చదవడానికి, రాయడానికి ఇబ్బంది పడుతున్నాము. మిగతా విథ్యార్థులు ముందుకు వెళుతున్నారు, మేము వెనుకపడి పోతున్నాము. మా భాషలో బోధనా జరిగితే, మేము కూడా ముందుకు వెళతాము.” టీచర్లు కూడా భాష కొత్తది అవ్వడం వలన బోధనకు మరియు పిల్లలు నేర్చుకోవడానికి కూడా ఇబ్బందే అని చెపుతున్నారు,

చిన్న నాటకాన్ని ప్రదర్శించడం ద్వారా ఆదివాసీ జ్ఞానాన్ని విద్యా బోధనలో చేర్చాలని చూపించారు. ఆదివాసీ విద్యార్థులకు విద్య అనేది ఉద్యోగ నైపుణ్యాలు దగ్గర ఆగిపోకుండా, గౌరవం, ఆత్మగౌరవం మరియు ప్రకృతితో సమ్మిళితమైన తరతరాల జ్ఞానం యొక్క హక్కులని తెలిపేలా ఉండాలి. అలాగే, సమాజంలో వారి స్థానం అర్థం చేసుకోవడానికి, ఆ జ్ఞానాన్ని ఉపయోగించి తమ హక్కులను పొందే విధంగా చేసుకోవడానికి ఉపయోగపడాలి.

## మధ్యప్రదేశ్ లోని సహరియా తెగలో ఉన్న విద్యా స్థితిగతులు

మధ్య ప్రదేశ్ లోని గంజ్ బసోడాలో మేము క్షేత్ర స్థాయి సందర్శనలో, సహరియా గ్రామంలోని అంగన్‌వాడీని సందర్శించగా, హెల్పర్ 25 మంది చిన్నారులు వస్తారని మరియు మహిళలు మరియు కొన్ని కుటుంబాలు వలస వెళ్లాయి అని చెప్పారు.

సహరియా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి పిల్లల చదువు గురించి విచారించగా, ఇక్కడి పిల్లలు బడికి సరిగా రావడం లేదు అని అక్కడి టీచర్ చెప్పారు. బడిలో పిల్లలకు పుస్తకాలు, బట్టలు, ఆహారం అందించినప్పటికీ పిల్లలు బడికి రావడం లేదని అన్నారు. దీనివల్లనే పిల్లలకు చదవడం, రాయడం రావట్లేదు.

బిలాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పిల్లలను తీసుకువెళుతున్న చిత్రం.




బిలాయి గ్రామంలో, సహరియా తెగ (PVTG) వారి తో పాటు లోధి మరియు, అహిర్వార్ తెగలకు చెందిన కుటుంబాలు కూడా ఉన్నాయి. అయితే ఈ గ్రామంలో ఇతర వర్గాల పిల్లలు పాఠశాలకు వెళతారు కానీ సహరియా సంఘంలోని పిల్లలు అంగన్‌వాడీకి కానీ పాఠశాలకు కానీ వెళ్లడానికి ఇష్టపడడం లేదు.

దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. సహరియా తెగ వారు రోజూ వారీ కూలీలుగా పని చేస్తారు. దీనివలన, వ్యవసాయ కూలీ పని కోసం లేదా మైనింగ్ పని కోసం ఇతర పట్టణాలకు వలస వెళ్లవలసి వచ్చినప్పుడు పిల్లలను కూడా తీసుకువెళతారు.

సహరియా తెగలో విద్యార్థులు అందరూ కూడా మొదటి తరం వారే కావడం తో ఈ తరం సహరియా తెగలో సాధారణంగా ఐదు, నుండి ఎనిమిదో తరగతి చదివిన వారు మాత్రమే ఉన్నారు. ఇక్కడ ప్రజలు ఆర్థికంగా దారిద్ర్య రేఖకు వెనుకబడి ఉన్నారు. కాబట్టి విద్య కంటే తమని తాము పోషించుకోవడానికి ప్రధాన బాధ్యతగ చూస్తారు.

అంతే కాకుండా, ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల వీరి గ్రామాలకు దూరంలో ఉండడం ముఖ్యమైన అడ్డంకిగా మారింది. ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే, మైనింగ్ ప్రాంతం దాటుకుని వెళ్ళాలి, రోడ్డు సరిగా ఉండదు మరియు రవాణా సదుపాయం కూడా అంతంత మాత్రమే. దీనివలన వీరు పిల్లలను ఉన్నత పాఠశాలలో చేర్పించడం లేదు.

ఇక్కడ పిల్లలు, చిన్న వయసు నుండే పండుగలప్పుడు పిల్లలు ఇంటి పనులు, మట్టి పనులు చేయడం సాంప్రదాయం. కానీ,ప్రస్తుతం పండగ అయిపోయినా, పిల్లలు పొలాల్లో పనులు చేసుకుంటూ తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లి పని చేస్తున్నారు. దీంతో పిల్లలు బడికి వెళ్లడం లేదు. మోహన్‌పూర్ అనే గ్రామంలో సహారియా గిరిజన సమూహం వారు నివసిస్తున్నారు. ఈ మోహన్‌పూర్ గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీలు లేకపోవడంతో పిల్లలు చదువుకునేందుకు బిలాయి అనే గ్రామానికి రావాల్సి వస్తుంది. అయితే, రోడ్డు మరియు రవాణా లేకపోవడం వలన ఇది కష్టం అవుతుంది.

బిలాయి గ్రామంలోని అంగన్‌వాడీల నుండి పిల్లలు, బాలింతలు మరియు గర్భిణీ స్త్రీలకు భోజనం మరియు పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ పిల్లలు బడికి రావడం లేదు. గిరిజన సమాజం వారికి సరైన సమాచారం మరియు పత్రాలు లేని కారణంగా విద్యకు వెనుకబడుతున్నారు.

ప్రాథమిక పాఠశాల, కజూరి గ్రామం



గంజ్ బాసోద లో ఒక బాల అంగన్ కు చెందిన పిల్లలు



## ధాత్రి యొక్క బాల ఆంగన్ కార్యక్రమం

ఆదివాసీ పిల్లల కోసం బాల ఆంగన్ సెంటర్ నడుపుతూ పిల్లలకు అవసరమైన వాటిని అందిస్తున్నాం. ప్రకృతి పర్యావరణ వ్యవస్థ గురించి, అడవిలోని మొక్కలు, ఆకులు మరియు జంతువులు ఇంక పక్షుల గురించి పిల్లలకు చెప్తూ, వారికి చిత్రాలు గీయడం ద్వారా ఇక్కడ బోధనా జరుగుతుంది. ఈ విధంగా పాఠాలు చెప్పడం వలన, పిల్లలను చాలా ఆసక్తి చూపిస్తారు. అంతే కాకుండా, మన సంస్కృతి మరియు మన చుట్టూ ఉన్న అడవి గురించి మరింత సమాచారం వ్రాయడానికి అడవిలో దొరికే అన్ని వనరులను ఎలా ఉపయోగించాలో ఈ కేంద్రంలో నేర్చుకుంటారు.

పిల్లలకు స్కూల్లో సైన్స్ నేర్పించినట్లే ప్రతిరోజూ వివిధ సబ్జెక్టులపై పిల్లలకు చదువులు చెబుతారు. బాల ఆంగన్ సెంటర్లో పిల్లలు అనుభవపూర్వకంగా నేర్చుకుని, వారు చూసిన వాటి గురించి కథలు మరియు చిత్రాలను గీస్తారు. ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారు.

ఇలా చేయడం ద్వారా పిల్లలకు చదువుపై ఆసక్తి కలిగించి బడికి వెళ్లడం ప్రారంభించాలనేది చిన్న ప్రయత్నమే. ఈ బాల ఆంగన్ సెంటర్లో చాలా మంది పిల్లలు చాలా బాగా మాట్లాడతారు, పిల్లలతో మీ లక్ష్యాలు ఏమిటని అడిగినప్పుడు, కలెక్టర్, డాక్టర్, టీచర్ మరియు రైతు కావాలని తమ కలలు అని చెప్పారు.

## నహరియా తల్లులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటున్నారు

నహరియా గ్రామంలో ఇంటింటి సందర్శనకు వెళ్ళినప్పుడు, తల్లిదండ్రులతో పిల్లలు బడికి ఎందుకు వెళ్లడం లేదు అని అడిగి తెలుసుకున్నాము. తల్లిదండ్రులు పనికి వెళ్లినప్పుడు, పిల్లలు పాఠశాలకు వెల్లకుండా బయట ఆడటానికి వెళతారు, పని నుండి వచ్చాక మాకు ఇంటి పని చేసుకోవడానికే సమయం ఉంటుంది అని చెప్పారు. గ్రామంలో ఆడుకుంటున్న చాలా మంది చిన్నారులను బడికి ఎందుకు వెళ్లడం లేదని అడిగితే , మాకు స్కూల్ లో స్నేహితులు లేరని, అందుకే బడికి వెళ్లడం ఇష్టం లేదని చెప్పారు.

ఇది ఒక ఇంటి పరిస్థితి కాదు, ప్రతి కుటుంబంలోని పిల్లలందరి చదువు సమస్య. కావున పిల్లల తల్లిదండ్రులతో సమావేశం కావాలని పిలుపునిచ్చాము. ఈ సమావేశంలో తల్లులు తమ పిల్లల చదువుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నా పిల్లలు సరిగా బడికి గానీ బాల ఆంగన్ గానీ వెళ్లడం లేదు అని చెప్పారు. కొంతమంది పిల్లలు పాఠశాల కోసం ఇతర గ్రామాలకు వెళ్తుండగా, మరికొంత మంది పిల్లలు హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. మాతో చర్చించిన తర్వాత పిల్లలను రోజూ బడికి పంపిస్తాం అని తల్లులు చెప్పారు.

మహిళలతో మాట్లాడి ఎలాంటి పనులు

ఇంటి సందర్శన యొక్క చిత్రం.





తల్లులతో వారి పిల్లల భవిష్యత్తు గురించి మాట్లాడుతున్న చిత్రం

చేస్తారని అడిగితే ఇంతకు ముందు మైనింగ్ లో పని చేసేవాళ్లమని, 2 ఏళ్లు నుండి ఇక్కడ మైనింగ్ ఆగిపోయింది అని చెప్పారు. మేము పొలంలో నార్లు వేయడానికి, కలుపు తీయడానికి మరియు వరి కోయడానికి వెళతారని చెప్పారు. అనంతరం పిల్లల చదువుల గురించి వారు మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు కోసమే మన పిల్లలను బడిలో చదివించాలన్నారు.



# క్షేత్ర స్థాయి నిజాలు



## సహరియా సముదాయం ఎదుర్కొంటున్న మరుగుదొడ్డి సమస్యలు

గంజ్ బసోడా మండలం చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలలో సహరియా ఆదివాసీ తెగ వారు నివసిస్తున్నారు. చాలా గ్రామాలలో వారికి సరైన వసతులు లేవు. ఇందిరా ఆవాస్ యోజన కింద ఇళ్లు నిర్మించినా, ఆ ఇళ్లలో సహరియా వర్గీయులు నివాసముంటున్నప్పటికీ ఇల్లు నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయి. ఆ ఇళ్లకు మరుగుదొడ్లు లేవు. ఉన్నా చోట కూడా, వీటికి నీటి వసతి లేదు. దీనివలన, ప్రజలు బహిరంగ మల విసర్జనకు వెళ్తున్నారు.



కమ్యూనిటీ టాయిలెట్ యొక్క చిత్రం

సాహరియా సమూహం వారు చిన్న మరుగుదొడ్లు నిర్మించుకున్నారు, కానీ వారికి నీటి కొరత ఉంది. దీనివలన నీరు తెచ్చుకోవడానికి చాలా దూరం వెళ్లి బిందెలతో నీరు తీసుకు రావాల్సి వస్తుంది. సరైన విద్యుత్ వ్యవస్థ లేకపోవడంతో రాత్రి సమయాల్లో భద్రత కరువైంది - గ్రామస్థులు రాత్రి సమయాల్లో పాములు, తేళ్లు ఉంటాయి కాబట్టి మహిళలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

లమాణ్య అనే గ్రామంలో మరుగుదొడ్ల సమస్య ప్రధానమైనది, ఆ గ్రామంలో ఎవరికీ మరుగుదొడ్డి లేదు. కొంతమందికి మరుగుదొడ్డి ఉన్నప్పటికీ, నీటి వ్యవస్థ లేదు, తలుపులు విరిగిపోయాయి. అంతే కాకుండా కరెంటు లేకపోవడంతో ప్రజలు బహిరంగ మల విసర్జనకు వెళ్తున్నారు. చిరుతపులి లాంటి అడవి జంతువుల భయంతో ప్రజలు సాయంత్రం 6 గంటల తరువాత ఇంటి నుంచి బయటకు రావడం లేదు. రాత్రిపూట ఎవరైనా బయటకు వెళ్ళవలసి వస్తే తమ వెంట మరొకరిని తీసుకొచ్చుకుంటారు. పిల్లలు, వృద్ధులు కూడా రాత్రిపూట బయట వెళ్తే వన్య ప్రాణుల బారిన మరియు ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువ.

మరుగుదొడ్లలో వెలుతురు లేకపోవడంతో మహిళలు, బాలికలు మరుగుదొడ్లకు వెళ్లాలంటే భయపడుతున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో పాటు మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడంతో ఈ సమస్య తీవ్రతరం అవుతుంది. కాబట్టి బహిరంగ మరుగుదొడ్లను వాడడానికి ఇష్టపడడం లేదు. దీనివల్ల బహిరంగ మల విసర్జకు చేయవలసి వస్తుంది. ఇది సహరియా సముదాయం ఎదుర్కొంటున్నా పెద్ద సమస్య.



పిట్లగూడలోని చెరువు

## సాగు నీరు కోసం ఎదురుచూపులు

ఆదిలాబాద్ లోని పిట్టగూడ గ్రామం శివారు ప్రాంతంలో ఒక నీటి కొలను ఉంది. దీనిని పశువులకు మరియు మేకలకు తాగడానికి ఉపయోగిస్తున్నాము. గ్రామస్తులు కాకుండా వేరే వ్యాపార వేత్తలు లీజుకి తీసుకొని చేపలు పెంచి విక్రయిస్తున్నారు.

గ్రామస్థులు, అధికారుల సహాయంతో ఈ నీటిని పంటలకు అందించాలని ప్రయత్నం చేసాము. కానీ ప్రజల రకరకాల ఒత్తిళ్ల వలన ఈ పని ముందుకు వెళ్ళలేదు. ఇది కాకుండా బావులు, కానీ బోరవెల్స్ వంటివాటి కోసం ఏమైనా ప్రభుత్వ పథకాలు ఉంటే, దరఖాస్తు పెడదాము అని ఆలోచిస్తున్నారు.

## సిగ్నల్ లేక, ప్రభుత్వ పథకాలకు మరియు అభివృద్ధి కి దూరమవుతున్న వజ్జర్ ప్రజలు

ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండలంలో ఉన్న వజ్జర్ గ్రామంలో ఫోన్ సిగ్నల్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా, ఈ ఊరికి కావాల్సిన నెట్వర్క్ అందడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఉదాహరణకు ఉచితంగా బియ్యం తీసుకోవాలంటే, సిగ్నల్ లేని కారణంగా డీలర్ షాప్ సోనాల గ్రామంలో పెట్టారు. అక్కడకు 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ప్రభుత్వ బస్సు సదుపాయం లేదు కాబట్టి ఆటో ఎక్కి వెళ్ళవలసి వస్తుంది. దీనివలన ఆర్థికంగా అదనపు భారం పడుతుంది. సిగ్నల్ లేకపోవడం వల్ల ఆన్‌లైన్ క్లాస్‌లు వినడం, అవసరమైన సమాచారాన్నిపొందడం కూడా కష్టతరమవుతోంది. అత్యవసర పరిస్థితుల్లో, బయటకు వెళ్లి ఫోన్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

అంతే కాకుండా, చాలా ఆదివాసీ గ్రామాలలో ఈ సమస్య ఉంది. ఇతర ప్రాంతాల ప్రజలు ముందుకు వెళ్తున్నారు, అభివృద్ధి చెందుతున్నారు. కానీ మన ఆదివాసుల పరిస్థితి మాత్రం అదే స్థాయిలో ఉంది. ఆదివాసులు నిజాయితీగా జీవిస్తారు, ఎవరికీ మోసం చేయరు. కానీ కనెక్టివిటీ లేని కారణంగా సమస్యలు అధికంగా ఉన్నాయి. యువత ఆ వర్షంలోనూ, ఎండలోనూ కొండలెక్కి సిగ్నల్ కోసం వేచిచూడడం మన జీవితాల్లో సిగ్నల్ సమస్య ఏ స్థాయిలో ఉందో చూపిస్తుంది. BSNL టవర్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నా, కానీ కొన్ని కారణంగా పనులు ఆగిపోతున్నాయి.

సిగ్నల్ సమస్య త్వరగా పరిష్కారం కావాలి. మనకు కనెక్టివిటీ కలిగితే, మన గ్రామ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం దీనిపై స్పందించి త్వరగా చర్యలు తీసుకుంటే, మన జీవితాల్లో మార్పు చోటు చేసుకుంటుంది.



# క్షేత్ర స్థాయిలో యువత



## మహిళా సంఘాల పునరుద్ధరణ మరియు పెరటి తోటల పెంపొందింపు

**నాగగూడ:**

నాగగూడ అనే గ్రామంలో 10 సంవత్సరాల క్రితమే మహిళల స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేయబడింది. ఆ సంఘానికి "రుక్మిణి" అని పేరు. అయితే గత 3 సంవత్సరాల నుండి ఈ సంఘం పనిచేయడం లేదు. దానికి కారణం, సభ్యులలో సగం మంది చందాలు చెల్లించకపోవడం. దీనిని నడిపే బాధ్యత గల అధికారులు ఈ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. మేము ఈ సంఘాన్ని తిరిగి స్థాపించాలి సలహా ఇచ్చి, అవసరమైతే సాయం చేస్తామని చెప్పాము. సంఘం ఉంటే గ్రామానికి సంబంధించిన అన్ని సదుపాయాలను అధికారులను అడిగి

నాగగుడలో ఒక మహిళ తన ఇంటి తోటను చూపించారు



తెచ్చుకోవచ్చు అని వారికి అవగాహన కల్పించాం.

ప్రస్తుతానికి ఈ సంఘంలో 30 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘం ద్వారా గ్రామానికి సంబంధించి అన్ని సౌకర్యాలను అధికారులను కోరవచ్చు అని సూచించాము. మేము ఈ సభ్యులతో విద్య గురించి కూడా చర్చించాము. గ్రామంలోని ఉపాధ్యాయులు నిత్యం పాఠశాలకు వస్తున్నప్పటికీ, పాఠశాల మరియు అంగన్‌వాడి రెండూ ఒకే గదిలో పనిచేస్తున్నాయి. అందువల్ల వంటశాల కోసం ప్రత్యేక గది లేదు. వంట పనులను పాఠశాల గదిలోనే చేస్తున్నారు.ఈ సంఘం ద్వారా సభ్యులు తమ సమస్యలను అధికారులకు నివేదిక రూపంలో ఇవ్వవచ్చు అని వారికి తెలియజేశాము.

అంతే కాకుండా, ఈ గ్రామంలో పెరటి తోట కోసం విత్తనాలను అందించాము. అందరూ మొదట విత్తనాలను డబ్బాలో ఉంచి, నెల తర్వాత నాటుతున్నారు. పెరటి తోట వలన వారి వంటకి అవసరమైన కూరగాయలు లభించాయని తెలిపారు. కొందరు ఈ కూరగాయలను పొలాల్లో పెంచుతున్నారు, కొందరు ఇంటి ముందు పెంచుతున్నారు. నీటి సమస్య ఉన్నప్పటికీ, పంటలను పెంచుతున్నామని చెప్పారు. ఇది చాలా ఉపయోగకరంగా మారింది.

ఈ పెరటి తోట వల్ల సొంతంగా కూరగాయలు పండించుకుంటున్నాం, లేకపోతే 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోనాల గ్రామానికి వెళ్లాల్సి వచ్చేది. కూరగాయల ధరలు ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల కొనుగోలు ఖర్చు కూడా ఆదా అవుతోందని చెప్పారు. 1 కిలో ధర 30-40 రూపాయలు ఉండగా, ఇప్పుడు స్వయంగా పండించడంతో అదనపు ఖర్చు తగ్గింది. "మేము ఈ పంటలను బాగా పెంచుతాము. ఇది మాకు ఆరోగ్యాన్ని అందిస్తోంది. ఆరోగ్యం మా చేతుల్లో ఉంది" అని వారు తెలిపారు. ఇకముందు కూడా మీరు మాకు సహాయం చేయాలని వారు కోరుతున్నారు.



పెద్దగూడాలో మహిళా సంఘ సమావేశం

**పెద్దగుడ:**

ఈ గ్రామంలో 15 సంవత్సరాలకు మునుపు మహిళల స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేయబడింది , కానీ పది సంవత్సరాలుగా అది పనిచేయడం లేదు. ప్రస్తుతం 18 కుటుంబాలను చేర్చుకొని కొత్తగా 18 మందితో గ్రూప్ రూపొందించారు. ఈ గ్రూప్ మహిళలకు సంబంధించిన కార్యక్రమాలను బలపరిచి, సహకారం అందిస్తోంది.

మహిళలకు పెరటి తోట గురించి సమాచారం ఇచ్చాం. టమాటా, బెండ, మిరపకాయి, కాకరకాయి, సొరకాయి, చిక్కుడు కాయ, పాలకూర, వంకాయ మరియు ఇతర విత్తనాలు ఇచ్చాం. కూరగాయలు పెరిగితే, గ్రామస్తులు డబ్బు ఆదా చేసుకోవచ్చని, రోగాలు రాకుండా ఉంటాయని చెప్పాము.

పెరటి తోట లో పురుగులు వస్తే గో మూత్రం మరియు సున్నాని నీటిలో కలిపి సేంద్రీయ ఎరువు తయారీ చేసుకోవచ్చని కూడా తెలియజేశాము. అలాగే, పొగ కూడా ఉపయోగించవచ్చు. సోక్ పిట్ చేయాలని అనుకున్నాం, కానీ బోర్ గుంతలో కొంత సమస్యలు ఏర్పడినందున చేయలేదు.

ఈ గ్రామంలో మిషన్ భగీరథ్ ద్వారా నీటి వసతి ఉంది, కానీ రోజులో రెండు గంటల పాటు మాత్రమే నీరు వస్తోంది. IFR గురించి అడిగితే, కుటుంబ సభ్యులు కొంత మంది మాత్రమే ఇందులో పాల్గొన్నారు అని చెప్పారు. అధికారుల వద్ద ఈ విషయంపై సమాచారం అడిగినప్పుడు, వారికి IFR గురించి తెలియదని చెప్పారు.

గ్రామంలో సముదాయ భూమి దొరకకకపోవడం వల్ల రీస్టోరేషన్ చేయడం కష్టంగా ఉందని చెప్పారు. పెద్దవారికి పింఛను లు ఇద్దరికి మాత్రమే అందుతున్నాయి, ఇంకా చాలా మంది పింఛనీ పొందాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా ఒక వికలాంగ మహిళకు కూడా పింఛను అందడం లేదు.

# ఆదివాసీ సమూహాల సాధికారత: ఆత్రం భీంరావ్ కథ

నా పేరు ఆత్రం భీంరావ్, నేను తెలంగాణ లోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న పిట్టగూడ గ్రామంలో నివసిస్తాను. నేను 12 వ తరగతి పూర్తి చేసుకున్న తర్వాత, నేను రకరకాల పనులు చేస్తూ ఇబ్బందులు పడ్డాను. నేను యూత్ ఎకో-ఫెమినిస్ట్ కమ్యూనిటీ యాక్షన్ కోర్సు లో చేరిన తర్వాత నా జీవితమే మారిపోయింది. అక్కడ నేను ఆదివాసీ హక్కుల గురించి మరియు సాముదాయ అభివృద్ధి గురించి నేర్చుకున్నాను.

ఈ కోర్సు ద్వారా, నేను నాలుగు రాష్ట్రాలలో గల రకరకాల సంస్థలను సందర్శించాను. దీనివలన మా సముదాయంలో ఇలాంటి పనులు చేసి మార్పు తీసుకురావాలి అనే బలమైన కోరిక కలిగింది. నేను ఇతరుల కోసం కూడా పని చేయాల్సిన అవసరాన్ని గ్రహించాను, అది కనీసం ఒక్కరి కోసం అయినా సరే. నేను ధాత్రి ఫెలోషిప్ సాయంతో మా పిట్టగూడ గ్రామంలోని సమస్యలను అంచనా వేసాను.

కొన్ని గ్రామాలకు వెళ్ళడానికి ప్రతిరోజూ ఆరు కిలోమీటరులు నడవాల్సి వచ్చినా, ఇంకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, నేను బాల ఆంగన్ సెంటర్లను ఏర్పాటు చేయడంలో సఫలం అయ్యాను. నేను, స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి, వారినే ట్యూషన్ టీచర్లుగా చేశాను. దీనివలన గ్రామంలో నమ్మకం కలిగించగలిగాను.





పిల్లకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం (పైన), గ్రామస్థులతో గ్రామ సభ (కింద)

అంతే కాకుండా, గ్రామసభలను మొదలు పెట్టి, స్థానిక సమస్యలు అయిన రోడ్డు సమస్య, నీటి కొరత గురించి గ్రామస్థులకు అధికారులతో మాట్లాడే ధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేసాను. దీనితో పాటు, నేను ఆదివాసీ సంస్కృతిని కాపాడడం కోసం మా సాంప్రదాయాలను మరియు భాష మీద ఒక పుస్తకం రాయాలని అంకిత భావంతో పని చేస్తున్నాను.

ఇప్పుడు వచ్చిన ఈ ఆత్మవిశ్వాసం మరియు పట్టుదలతో నేను ఆదివాసీ సమూహాలలో విద్య మరియు సామాజిక అభివృద్ధి కోసం పని చేయాలని అనుకుంటున్నాను. ఇలా నేను మా గ్రామాలలో ఉన్న నా తోటివాళ్ల జీవితాలలో కొంత మార్పు తీసుకు రావచ్చు అని నమ్ముతున్నాను.

# హక్కులు మరియు అభివృద్ధి కోసమై నాగోబా మహిళా సంఘం

అదిలాబాదు జిల్లాలోని సిరికొండ మండలం సూర్యపేట గ్రామంలో ఒక మహిళా సంఘం యొక్క సమావేశం జరిగింది. దీని పేరు నాగోబా మహిళా సంఘం, ఈ సంఘం నడుస్తుంది. మహిళలు తమ సామూహిక శక్తితో, పొదుపు పద్ధతులను మరియు తమ గ్రామ అభివృద్ధికి ఎలా తోడ్పడాలి అని మాట్లాడుకున్నారు. సంఘ సభ్యులు తమకు ఎదురవుతున్న సమస్యల గురించి, ముఖ్యంగా తమ హక్కుల గురించి చర్చించారు. కొంత వరకు హక్కుల గురించి అవగాహన ఉన్నప్పటికీ, వాటిని ఎలా క్లెయిం చేయాలో సరైన సమాచారం లేదని వారు చెప్పారు.ఈ సమావేశంలో ముఖ్యంగా వారు చెప్పింది ఏమిటంటే, "అటవీ హక్కుల ప్రక్రియలపై అవగాహన లోపం కారణంగా మేము భూమి సంబంధిత సమస్యల గురించి చర్చించడం లేదు.

అలాగే "మహిళలు పెరటి తోట కోసం విత్తనాలను అందించిన సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మద్దతు తమ కుటుంబాలకు మరియు సమాజానికి ఉపయోగకపడుతుంది అని వారు అన్నారు.



నాగోబా మహిళా సంఘ సమావేశం



కుంరం సురువర్ధంతి సభ

## కుంరం సురు యాదిలో : ఆదివాసీ సమాజ పోరాట చరిత్ర

కుంరం సురు గారి వర్ధంతి కార్యక్రమం అక్టోబర్ 22, 2005 నాడు కోలం సముదాయం వారు ఏర్పాటు చేశారు. కుంరం సురు చేసిన ఆదివాసీ పోరాటాలు మరియు చరిత్రను గుర్తు చేసుకున్నారు. ఆయన గోండ్ సముదాయానికి ఒక ముఖ్యమైన పోరాటకారుడిగా ఉన్నారు మరియు ఆదివాసీ ప్రజల యొక్క "జల, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) హక్కులను కాపాడటానికి తన జీవితాన్ని అర్పించారు. భూ స్వాముల, అధికారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, ఆదివాసీ హక్కులను మెరుగుపరచారు.

ఆయన నాయకత్వం ఆదివాసీ సమాజానికి ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పూర్వ శాసన సభ్యులు, కుంరం సురు కమిటీ సభ్యులు, ఊరి నాయకులు మరియు స్థానికులు ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆదివాసీ సముదాయానికి చెందిన చరిత్ర మరియు పోరాటాలను ఆ తర్వాతి తరాలకు అందించడంలో మరియు సమాజం మధ్య ఐక్యతను బలపరిచటంలో కీలక పాత్ర పోషిస్తాయి.

## ఆదిలాబాద్ జిల్లా పిట్లగూడ గ్రామంలో అటవీ హక్కుల కమిటీ స్థాపన

నవంబర్ 28 న, ఉట్నూర్ మండలంలోని పిట్లగూడ గ్రామంలో గ్రామ సభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ హక్కుల చట్టం (FRA), అటవీ వనరుల మ్యాపింగ్, భూసర్వే నమోదు, సరిహద్దులు వంటి అంశాలపై చర్చించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో అటవీ హక్కుల కమిటీ (FRC) స్థాపించబడింది. కమిటీలో అధ్యక్షుడు, కార్యదర్శి వంటి పదవులకు సభ్యులను నియమించారు. పంచాయతీ కార్యదర్శి చర్చలకు విలువైన సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో CCD నుండి విఠల్ రావు, CPF నుండి అలివేలు మంగమ్మ గారు, ధాత్రి సంస్థ నుండి హేమంత్ కుమార్, గ్రామ యువత, మహిళలు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా అటవీ హక్కుల చట్టం మరియు అటవీ హక్కుల గురించి అవగాహన పెరిగింది. అలాగే, కమ్యూనిటీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఇది విజయవంతమైంది.



పిట్లగూడ గ్రామంలో గ్రామసభ సమావేశం

## అటవీ హక్కుల కర దీపికను పంపిణీ చేసిన యువత

యువత అటవీ హక్కుల చట్టం యొక్క కర దీపికను యూత్ సంఘాలలో మరియు గిరిజన సమూహాలకు పంపిణీ చేశారు. అటవీ హక్కుల చట్టం గురించి లోతుగా అర్థం చేసేలా మరియు అవగాహనను పెంపొందించడమే



కరదీపికను అందుకున్న యువత

కాకుండా అటవీ హక్కుల దావా వేయడానికి మార్గదర్శకత్వం చేయడం దీని యొక్క ముఖ్య లక్ష్యం.

ధాత్రి మరియు సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ (CPF) వారిచే రూపొందించబడిన ఈ కర దీపిక, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 ప్రకారం దావాలు సమర్పించడానికి, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వారికి, NGO లకు, గిరిజన నాయకులకు, గ్రామ సభలకు మరియు అటవీ హక్కుల కమిటీకి మంచి సాధనంగా ఉపయోగపడుతుంది. ఈ కర దీపిక, చట్టంలో పొందుపరిచిన నిబంధనలను, దావా ప్రక్రియలను మరియు అమలు పద్ధతులను స్థానికులకు అర్థం అయ్యే రీతిలో సరళీకరించబడింది.

ఈ కార దీపిక యొక్క ఎలక్ట్రానిక్ ప్రతిని (కాపీని) ధాత్రి వెబ్ సైట్ లో పొందుపరచబడింది: www.dhaatri.org



# ఆదివాసీ పండుగలోని భావాలు



## ఆదివాసీ దసరా: నమ్మకం మరియు సామరస్యతల సాంస్కృతిక వేడుక

దసరా పండుగ గ్రామ పెద్దలు -- కాటోడాక్, పట్లక్, డెలక్, నాయకుండ్, కార్భరీ, టర్మాకర్ దసరా పండుగను జరుపుకోవడానికి అందరికీ ఆహ్వానినచ్చడంతో మొదలవుతుంది. అందరూ కూర్చుని, అనుకూలమైన తేదీని ఎంచుకుంటారు. అందరూ అంగీకరించినట్లయితే ప్రతీ ఇంటి, వారి ఆర్థిక బలాన్ని బట్టి 100 నుండి 500 రూపాయల వరకు చందా వేసుకుంటారు. పెద్దలు పండుగ కోసం కావలసిన సామాగ్రిల జాబితాను తయారీ చేసుకుని తమ కుటుంబీకులను మరియు వేరే బంధువులను ఈ పండుగకు ఆహ్వానిస్తారు.

ముందుగా గుడి దగ్గర వెళ్లి దేవుడి దగ్గర దండం పెడుతారు. దండం అంటే తమ కష్టాన్ని దేవుడికి చెప్పుకోవడం, రెండు చేతులు జోడించి అంతా శుభం జరగాలని, పంటలు బాగా రావాలని దండం పెట్టుకుంటారు. దేవుడి దగ్గరికి/ గుడి దగ్గరికి వెళ్లి ముందుగా శుభ్రం చేసి డారిబెల్లి పసుపు సమర్పించిన తరవాత కొత్త జండా ఎగురవేస్తారు. తరవాత మహిళలు దేవుడి కాళ్ళ దగ్గర జొన్నలు పోసి, తమ స్థోమత కి తగ్గట్టు డబ్బులు దేవుడి దగ్గర పెట్టి మొక్కుతారు.

పూజారి లేదా కటోడాక్ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వచ్చిన



దేవుళ్ళకు దండం పెడుతున్నారు (పైన);

జెండాను సిద్ధం చేస్తున్న చిత్రం (కింద)





దేవతకి జొన్నలు సమర్పిస్తున్న మహిళలు

వారంతా ఆయన కాళ్ళు కడిగి, దేవుడి ముందు నిలుచి ధూపం ఇస్తారు.

కోడి పుంజుకి కాళ్ళు కడిగి బొట్టు పెట్టి, ముగ్గు మీద పోసిన గింజలను తినిపిస్తారు. అది తింటే మంచి జరుగుతుంది లేదు అంటే ఆపద ఉంది అని నమ్మకం. అది తిననప్పుడు, ప్రజలు ఎందుకు తినడం లేదు అని అడుగుతారు. ప్రజలు అడిగిన కారణానికి స్పందిస్తుంది. ప్రజలు అడిగిన కారణం కరెక్ట్ అయినప్పుడు ముగ్గులో పోసిన గింజలను తింటుంది. కోడిని అందరికీ వండి తినిపిస్తారు. ఆ వాటి రక్తాన్ని దేవుని దగ్గర కొంచెం చల్లుతారు.

అందరూ తిన్న తరవాత, మహిళలు పాటలు పాడుతూ సాగనంపుతారు. పటేల్ ఇంట్లో కానీ, ఊర్లోనే దేవుడి సన్నిధి లో కానీ కూర్చుని తరువాత వారి ఇళ్ళల్లోకి వెళ్ళిపోవడంతో పండుగ పూర్తవుతుంది.

## గోండు ఆదివాసీల దీపావళి సాంప్రదాయాలు - ఏత్మసార్ దేవి పూజలు

ఆదివాసీ సముదాయంలో దీపావళి పండుగ జూలై నెలలో ప్రారంభమవుతుంది. ఈ పండుగ సమయంలో ప్రత్యేకంగా సాయంత్రం సమయంలో, ఏత్మసార్ దేవత యొక్క పూజ చేస్తారు. ఈ పండుగను గోండీ భాషలో ఆకాశదీ, పుర, అకుర్‌పోక్, మరియు దివాడీ అని పిలుస్తారు. నాలుగు నెలలు పాటు ప్రతి రోజు కోలాటం ఆడతారు. దీపావళి పండుగ సమయంలో లక్ష్మి పూజ కూడా నిర్వహించబడుతుంది. ఇది రెండు రోజుల జరుపుతారు, మొదటి రోజు భోగి పండుగగా జరుపుకుంటారు. భోగి పండుగలో, అందరూ గుస్సాడీ వేషం ధరించి నాట్యం చేస్తూ పండగ జరుపుకుంటారు. ఆ రోజు ఆడ పిల్లల వేషం వేసి, గుస్సాడీ నృత్యం చేస్తారు. దీనిని పోరి అని పిలుస్తారు. ఇలా నాలుగు లేదా ఆరు మంది



కోలాటం



## రంగు రంగుల గుస్సాడీ వేషధారణ



ఆడ పిల్లలు వేషం వేసి భోగి పండుగను జరుపుకుంటారు.

కోలాటం ఆడటానికి చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లి, వారితో సంబంధాలు పెంచుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకుంటాము. ఈ సమయంలో దేవతా పూజా కార్యక్రమాలు ఆదివాసీ సంప్రదాయాలను అనుసరించి జరుపబడతాయి.

దీపావళి మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే గుస్సాడీ నృత్యం అనంతరం గంగా స్నానం చేసి, తిరిగి వచ్చి పూజ చేసి ఎవరి ఇళ్లకు వారు వెళ్ళిపోతారు. ఈ పండుగ కేవలం ఆధ్యాత్మిక సంఘటన కాదు, ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఉంటుంది ఈ సాంస్కృతిక పండుగలు మన

## మనలా మనముందామ్

మనలా మనముందామ్, మనం తయారవుదాం
అడవిలోని కాంతి పండుగ కోసం,
మనం చిరునవ్వుల పుష్పాల కోసం అన్వేషిస్తున్న
తరుణాన

పువ్వులతో అలంకరించిన గుస్సాడిని భుజాన వేసి,
రంగు రంగుల బట్టలతో, మనం ఈ చోటచేరదాం,
మన భాషలో మన పాట పాడుదాం,
మన వంశ దేవతలకు మొక్కి, మంచి జరగాలని కోరదాం,
మన ఉత్సాహపు బాణీలో నాట్యమాడుదాము,
ఊరికి వెళ్ళే దారిలో, ఆడవారు పాటలు పాడుతుండగా,
మనమొక చోట చేరి పండుగ చేసుకుందాం,
మనలా మనముందామ్.

మేము ఎట్మాసుర్ కి మొక్కుతాం,
ఉదయం నుండి రాత్రి వరకు,
రోడ్లపై నాట్యమాడుతూ,
పాడుతూ, ఆనందంతో ముందుకు వెళుతూ,
నేల తల్లి యొక్క చల్ల గాలి మనల్ని
కౌగిలించుకుంటుంది,
ప్రకృతి పిలుపుకి స్పందిస్తూ,
మనలా మనముందామ్

నేల తల్లి ఒడిలో,
గుస్సాడీ పండుగ సందర్భంగా,
మనమొక చేరదాం,
ప్రకృతి యొక్క అమాయకత్వాన్ని అభినందిద్దాము.

ఈ మాసపత్రికను కర్ణాటక మరియు తెలంగాణాకుసంబంధించిన యువత రచించారు. దీనిని వారు మొదటగా వారి మాతృ భాషలో రాయగా, పలువురు అనువాదకుల ద్వారా ఇది ఇతర భాషలకు అనువదించబడింది. ఈ పత్రిక యొక్క రాబోవు సంకలనాల కోసం, క్షేత్ర స్థాయిలోని యువత నుండి, సామాజిక, పర్యావరణ సమస్యల మీద పని చేస్తున్న వారి నుండి కథలను, సమాచారాన్ని మాతో పంచుకోవాలని ఆహ్వానిస్తున్నాము. మీ ఫోటోలు మరియు కథలను ఏ భారతీయ భాషలోనైనా పంపించవచ్చు.

దయచేసి మాకు సమాచారం అందించడానికి news@dhaatri.org ఇ -మెయిల్ కి రాయండి, లేదా +91 40 29552404 - ఈ నెంబర్ కు సంప్రదించండి.

DHAATRI
A Resource Centre for
Women and Children

www. dhaatri.org